వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

పశువుల సమగ్ర సమాచారం అందించాలి

కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్,అక్టోబర్ 28 : పశువుల సమగ్ర సమాచారం అందించి పశుగణన రంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ మనుచౌదరి రైతులకు పిలుపినిచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ పోస్టర్‌ను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 25 అక్టోబర్ 2024 నుంచి 28 ఫిబ్రవరి 2025 వరకు 4 నెలలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పశువుల వివరాలను సేకరిస్తారన్నారు. ఈ సేకరణలో పశువులతో పాటు గొర్రెలు,మేకలు,పందులు, కుక్క ల,కోళ్ల వివరాలను కూడా సేకరిస్తారన్నారు. పశుగణన ఆధారంగా వ్యాక్సిన్లు, ధాన సుల భంగా పంపిణీ చేయవచ్చన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌వో నాగరాజమ్మ, పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జగత్‌కుమార్ అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 28 : కుకునూరుపల్లి మండలంలోని మంగోల్‌కు చెందిన పోచమైన రమేశ్ అనారోగ్యంతో దవ ఖానలో చికిత్స పొందాడు. బాధితుడి మంజూరైన రూ.42వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం మంగోల్ మాజీ సర్పంచ్ కిరణ్‌కుమార్ చారి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

చెక్కు అందజేస్తున్న మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్‌చారి

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 28 : భవిష్యత్ తరాల అవసరాలకు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని భూగర్భ జలాల శాఖ జిల్లా అధికారి నాగరాజు అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లిలో జిల్లా భూగర్భజలాల శాఖ, నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భూగర్భజలాల నిర్వహణ– అభివృద్ధిపై రైతులు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ పాజియా, సీనియర్ అసిస్టెంట్ స్వరూప, రాజ్‌కమల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఇర్రి రాంరెడ్డి, హెచ్‌ఎం ప్రసూన లక్ష్మి, ఉపాధ్యాయులు రాజేశం, ఆంజనేయులు, నాగేందర్, నర్సింహులు, సుభాషిణి, దాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సాయపల్లిలో మాట్లాడుతున్న భూగర్భ జలాల శాఖ జిల్లా అధికారి నాగరాజు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

గజ్వేల్, అక్టోబర్ 28: ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించకుంటే వాహనదారులపై చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ మురళి హెచ్చరించారు. సోమవారం గజ్వేల్‌లో క్షీర సాగర్ హంస హోమియోపతి మెడికల్ కళాశాల విద్యార్థులతో వాహనదారులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని శ్రద్ధ ఓకేషనల్ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ మురళి

ఉద్యోగులు శేష జీవితంలో సమాజ సేవ చేయాలి

మిరుదొడ్డి, అక్టోబర్ 28 : ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవా చేయాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. మల్లుపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించిన హెచ్‌ఎం తెని గండ్ల భూమ లింగం ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంఈవో ప్రవీన్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సిద్దిపేట కలెక్టరేట్, అక్టోబర్ 28: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్బీఐ డీజీ ఎం, డిప్యూటీ అంబుడ్స్‌మన్ కల్యాణ్ చక్రవర్తి అన్నారు. సోమవారం సిద్దిపేటలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవక్, సైబర్ సురక్షత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు టోల్, ప్లాజా కార్మికులు ఆర్థిక అక్షరాస్యత ఉద్యోగులకు, స్వయం ఉపాధి శిక్షణార్థులకు సైబర్ క్రైం,డిజిటల్ క్రైం గురించి అవగాహన కల్పించారు.

స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఆర్బీఐ డీజీఎం కల్యాణ్ చక్రవర్తి

ఆర్‌బీఐ హైదరాబాద్ మూనుజర్ కిరణ్ కుమార్, ఆఫీస్ ఇన్‌చార్జి లోకేశ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబ్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

హుస్నాబాద్‌రూరల్, అక్టోబర్ 28: తమిళనాడులోని చెన్నైలో ఈ నెల 30వ తేదీ నుంచి జరుగబోయే సౌత్ ఇండియా కబడ్డీ పోటీలకు హుస్నాబాద్ కబడ్డీ క్లబ్ విద్యార్థులు ఎంపికైనట్లు కోచ్ మడక కృష్ణ తెలిపారు. ఈ నెల 23న కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో జరిగిన కబడ్డీ పోటీల్లో హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన గడిపె సిద్ధు, ఎండీ అల్ఫాజ్, కోయిలకరి శ్రీశైలం ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజితవెంకన్న ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు.

కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మద్దూరు (ధూళిమిట్ట), అక్టోబర్ 28 : ప్రమాదవశత్తు శరీరానికి నిప్పంటుకొని తీవ్ర గాయాలపాలైన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మద్దూరు మండలంలోని వల్లంపట్లలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తంగనపల్లి కృష్ణమూర్తి(63) తపాల శాఖలో జీడీఎస్‌గా పనిచేస్తున్నాడు. దీనికితోడు పెయింటింగ్ పని చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఈ నెల 23న విధులు ముగించుకొని ఇంటికి చేరాడు. చేతులకు పెయింటింగ్ అంటడంతో కడిగేందుకు టార్పలిన్ ద్రావణాన్ని చేతులకు రుద్దుకున్నాడు. వెనువెంటనే బీడీ తాగేందుకు అగ్గిపుల్ల అంటించే క్రమంలో చేతులతో పాటు శరీరానికి నిప్పంటుకున్నది. చిన్న కుమారుడు తంగనపల్లి భువన చంద్ర దుప్పటితో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించాడు. తీవ్రంగా గాయపడిన కృష్ణమూర్తిని సికింద్రాబాద్ గాంధీ దవఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

కొమురవెల్లి, అక్టోబర్ 28 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని చేర్యాల ఏఎంసీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత అన్నారు. సోమవారం మండలంలోని ఐనాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వంగ కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింహులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

జగదేవపూర్‌లో..

జగదేవపూర్, అక్టోబర్ 28 : కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తీగుల్, మునిగడప గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఏవో వసంతరావు, మాజీఎంపీటీసీ కిరణ్‌గౌడ్ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఐలయ్య, దయానందరెడ్డి పాల్గొన్నారు.

కొమురవెల్లి : ఐనాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిబ్బంది

జగదేవపూర్ : తీగుల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

మార్కెట్‌లో ట్రేడర్ల ఇష్టారాజ్యం

- బయట నుంచి కొనుగోలు చేసిన ధాన్యం మార్కెట్‌కు తరలింపు
- నిత్యం వందలాది బస్తాల ధాన్యం ఆంధ్రా తదితర ప్రాంతాలకు రవాణా
- వెలవెలబోతున్న ప్రభుత్వ కొనుగోలుకేంద్రం.. పచ్చివడ్ల కొనుగోలు పేరుతో రైతులను ముంచుతున్న వ్యాపారులు

హుస్నాబాద్, అక్టోబర్ 28: హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ట్రేడర్లు, ప్రైవేటు వ్యాపారులదే ఇష్టారాజ్యంగా మారింది. రైతుల కల్లాల వద్ద, దుకాణాల వద్ద కొనుగోలు చేసిన వడ్లను మార్కెట్‌కు తరలించి అక్కడి హమాలీలతో లారీలు లోడ్ చేయించి ఆంధ్రా తదితర ప్రాంతాలకు తరలిస్తున్నా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి వెళ్లకుండా రైతులను అడ్డుకొని అతితక్కువ ధర చెల్లిస్తూ అటు రైతులను నిండా ముంచడంతో పాటు మార్కెట్‌కు వచ్చే ఆదాయానికి గండికొడుతున్నారు. మార్కెట్‌యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నడుస్తున్నప్పటికీ ఈ కేంద్రానికి వచ్చే రైతులను మభ్యపెట్టి మార్కెట్‌లోనే కొనుగోలు చేసి నేరుగా లారీల్లో లోడ్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా రాత్రివేళల్లో ట్రేడర్లకు మార్కెట్ యార్డు అడ్డాగా మారుతోంది. కొనుగోలు కేంద్రంలో క్వింటాలుకు రూ.2,320లు చెల్లిస్తుండగా ట్రేడర్లు కేవలం రూ.1,850ల నుంచి రూ.1920ల వరకే కొంటున్నారు. అదికూడా మార్కెట్ యార్డులోనే కొనుగోళ్లు జరపడం వల్ల ప్రభుత్వ కొనుగోలు కేంద్రం వెలవెలబోతోంది. నగదు డబ్బుల ఆశచూపి ట్రేడర్లు రైతులను నిలువునా ముంచుతున్నా పట్టించుకునే వారే లేరు. ట్రేడర్ల తీరు వల్ల పది రోజులుగా ధాన్యాన్ని ఎండబెట్టుకొని, తాలు లేకుండా చేసి మాయిశ్చర్ వచ్చేవరకు కష్టపడిన రైతుల వడ్లను కొనుగోలు చేసే వారు కరువయ్యారు. హమాలీలు సైతం ట్రేడర్లు కొనుగోలు చేసిన వడ్లమాత్రమే తూకం వేసి కొనుగోలు కేంద్రంలోని రైతులను విస్మరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మార్కెట్ కార్యదర్శిగానీ, సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులు గానీ, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు గానీ స్పందికపోవడంపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి పొన్నం ఇలాఖాలో వ్యాపారులు రెచ్చిపోయి రైతులకు అన్యాయం చేస్తుండటంపై ప్రజలు చర్చించుకుంటున్నారు.

రైతుల బస్తాలకు బదులు ట్రేడర్ల బస్తాలను లోడ్ చేస్తున్న హమాలీలు

బరాబర్ కొంటాం... ఎవరేం చేసుకుంటరో చేసుకోండి..

-బెజుగం లక్ష్మణ్, ట్రేడర్ల సంఘం అధ్యక్షుడు

మేం మార్కెట్ యార్డులోనే బరాబర్ కొంటాం. ఎవరేం చేసుకుంటరో చేసుకోండి...అంటూ స్వయానా ట్రేడర్ల సంఘం అధ్యక్షుడు బెజుగం లక్ష్మణ్ అనడం వారి ఇష్టారీతికి నిదర్శనంగా చెప్పొచ్చు. మార్కెట్‌లో కొనుగోలు చేసిన వడ్లను మాత్రమే నిల్వ ఉంచుకునేందుకు గదులు ఇవ్వగా వీటిని బయట కొనుగోలు చేసిన ధాన్యం, మక్కలను ఇక్కడికి తరలించి కాంటాలు పెట్టడం కోసం ఎలా వినియోగిస్తారని ప్రశ్నించగా మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాం అంటూ దురుసుగా సమాధానం ఇచ్చారని పలువురు రైతులు వాపోయారు.. పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి తిరుమలను కూడా బెదిరింపులకు గురిచేస్తూ అవసరమైతే మీ కొనుగోలు కేం ద్రాన్ని మూసేయండి అంటూ ఆమె పట్ల దురుసుగా ప్రవర్తించడం విశేషం.

పదిరోజులుగా మార్కెట్‌లోనే ఉంటున్నా...:

నా వడ్లు తెచ్చి పదిరోజులైతింది. వడ్లలో చెత్త లేకుండా చేసి మాయిశ్చర్ వచ్చే వరకు పది రోజులు పట్టింది. ఈ రోజు గన్నీ ఇస్తే అందులో వడ్లు నింపుకున్నా. నా వడ్లు కాంటా వేసే వారు లేరు. రైతులకు న్యాయం జరిగేలా చూడాలి.

-రాజిరెడ్డి, రైతు -హుస్నాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు అమలు చేయాలి

మిరుదొడ్డి, అక్టోబర్ 28 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చడంలో విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. సోమవారం మిరుదొడ్డిలో సీపీఎం మహా సభ ప్రారంభాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. దేశంలోని యువతకు ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పి నేడు మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విలఫలమైందని మండి పడ్డారు. మండల కన్వీనర్ మద్దెల అంజయ్య, నాయకులు లక్ష్మయ్య, సాయిలు, సత్తిరెడ్డి, రాములు, రమేశ్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో కేంద్రం

సిద్దిపేట కమాన్, అక్టోబర్ 28 : దేశంలో నేడు బీజేపీ ప్రభుత్వం వన్‌నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో దేశ ప్రజలను నిరంకుశ పాలన వైపు తీసుకెళ్తుంది. దేశ ప్రజల సమైక్యతకు కావాల్సింది వన్ క్యాస్ట్ వన్ నేషన్ అని, భారత రాజ్యాంగానికి మతోన్మాద శక్తుల నుంచి ప్రమాదం పొంచి ఉందని, రాజ్యాంగ రక్షణకు యువతరం నడుం బిగించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం సిద్దిపేటలో స్థానిక కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో మరాటి కృష్ణ మూర్తి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ అసమానతల సమాజాన్ని అంతం చేయడం ద్వారా రాజ్యాంగ యొక్క ఉన్నత్యాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలకిషన్, గోపాలస్వామి, ఉపాధ్యక్షులు ముత్యాల ప్రభాకర్, మరాటి కృష్ణమూర్తి, దర్శనం రమేశ్, కర్రెల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

కొమురవెల్లి, అక్టోబర్ 28 : సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గురువన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్యాల సీఐ శ్రీను, కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్, షీటీమ్ బృందంతో కలిసి మహిళా రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా హేళనగా మాట్లాడితే మౌనం విడి తల్లిదండ్రులు, స్నేహితులకు గానీ చెప్పుకోవాలని సూచించారు. లేని పక్షంలో డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సాయం పొందాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు, షీటీమ్ బృందం సదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ పై ఆటోడ్రైవర్ లైంగికదాడి

జగదేవపూర్, అక్టోబర్ 28 : మహిళపై ఆటోడ్రైవర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్‌కు చెందిన మహిళ హైదరాబాద్‌లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నది. పెన్షన్ తీసుకోవడానికి ఆదివారం రాత్రి బస్సులో జగదేవపూర్ మండలంలోని వట్టిపల్లికి వరకు వచ్చింది. అక్కడి నుంచి అదే రాత్రి సాల్వాపూర్‌కు చెందిన బోడ నర్సింహులు ఆటోలో బయలుదేరింది. ఈ క్రమం లో ఆటో డ్రైవర్ మార్గమధ్యంలో నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. సోమవారం బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఘటనా స్థలాన్ని జగదేవపూర్ ఎస్సై చంద్రమోహన్ పరిశీలించారు. ఆటో డ్రైవర్ నర్సింహులుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ల బృందం పర్యటన

పట్టణంలోని 5వ వార్డులో ఇంటింటా చెత్త సేకరణను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్లు

సిద్దిపేట, అక్టోబర్ 28 : సిద్దిపేట మున్సిపాలిటీలో అమలవుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ల బృందం కితాబు ఇచ్చింది. పర్యటనలో భాగంగా 4వరోజు సందర్శనలో భాగంగా 5 వ రోజు వార్డులో పర్యటించి చెత్తను తడి పొడి హానికరమైన చెత్తగా వేరు చేయు విధానాన్ని పరిశీలించారు. బుస్సాపూర్ లోని రిసోర్స్ పార్క్ ను సందర్శించి తడి చెత్తతో బయోగ్యాస్ తయారీ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్వచ్ఛబడిలో సిద్దిపేట మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వాటి అమలు తీరును మున్సిపల్ కమిషనర్లకు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ వివరించారు. కౌన్సిలర్లు అనగోని వినోద్, దీప్తి నాగరాజు, డాక్టర్ డి ఎన్ స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ వనిత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన హామీలను నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు క్యాతం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ధర్మగ్రహ దీక్షలో భాగంగా తపాస్ మండలాధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కిప్యూటీ తహసీల్దార్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. తపాస్ జిల్లా అధ్యక్షుడు వూడెం రఘువర్ధన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి చంద్రమౌళి నాయకులు పాల్గొన్నారు.

చెరువు మట్టి అక్రమ రవాణాపై ముగ్గురిపై కేసు

చేర్యాల, అక్టోబర్ 28 : మండలంలోని కడవేర్గు శివారులోని చెరువులో ప్రభుత్వ అనుమతి లేకుండా నల్లమట్టిని హిటాచీతో తవ్వి మట్టిని అక్రమంగా రవాణ చేస్తున్న రెండు టిప్పర్లు, ఒక హిటాచీని స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. చెరువు నుంచి నల్లమట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న వ్యాపారం సాగిస్తున్న ఆరుట్ల బాబు(కడవేర్గు), రేపాక వెంకటేశ్ (కొండపాక), తూర్పాటి రాజు(కొండపాక)లతో పాటు వాహనాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. 8712 66 7445 నంబర్‌కు ఫోన్ చేయాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు.

ఇంటింటి సర్వే

కొమురవెల్లి, అక్టోబర్ 28 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేపై సోమవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని తహసీల్‌లో మండల ప్రత్యేకాధికారి ఎస్‌కే.అహ్మద్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో కుమారస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించా రు. సర్వేలో ప్రభుత్వం చేపట్టిన అంశాలపై చర్చించారు. డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీవో శ్రీనివాసవర్మ, ఆర్ఐ శ్రీనివాస్, ఎన్యూమరేటర్స్, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వేపై అధికారుల సమావేశం

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ మృతి

గజ్వేల్, అక్టోబర్ 28 : గజ్వేల్ మాజీ ఎంపీపీ, కొల్గూర్ మాజీ సర్పంచ్ మల్లం రాజు అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఐదేండ్ల పాటు మల్లం రాజు ఎంపీపీగా మరో ఐదేండ్లు కొల్గూర్ గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. ఆయన మరణవార్త తెలుసుకున్న రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కొల్గూర్ గ్రామానికి చేరుకొని సంతాపం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్‌చార్జి ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీటీసీ జ్యోతి స్వామి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

సీపీఐ నేత మృతిపై సంతాపం

చేర్యాల, అక్టోబర్ 28 : తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ మంగళంపల్లి జనార్దన్ (70) గుండెపోటుతో మృతి చెందడం విచారకరమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో జనార్దన్ మృతదేహంపై సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాలమోహన్, నర్సింహచారి, సురేందర్, రాజు, మల్లేశం, రాజిరెడ్డి, ఎల్లయ్య ఉన్నారు.

ఎస్జీటీయూ జిల్లా అధ్యక్షుడిగా శ్రీరామ్ శ్రీనివాస్

గజ్వేల్, అక్టోబర్ 28: సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ ఎన్నికలను సోమవారం గజ్వేల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్జీటీయూ అధ్యక్షుడిగా శ్రీరామ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జోగన్నగారి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బోడ వేణు, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా మంజుల ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్జీటీయూ జిల్లా నూతన కార్యవర్గం, ఎస్జీటీ ఉపాధ్యాయులు

తాటి చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడి మృతి

కొమురవెల్లి, అక్టోబర్ 28 : తాటి చెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని ఐనాపూర్‌లో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐనాపూర్‌కు చెందిన బుడిగె కిష్టయ్య (59) రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి కింద పడటంతో కిష్టయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. ప్రభుత్వం ఆదుకోవాలని గౌడసంఘం కొమురవెల్లి మండలాధ్యక్షుడు మెరుగు కృష్ణాగౌడ్, గ్రామస్తులు కోరారు.

చెక్కు అందజేత

విరాళం చెక్కును అందజేస్తున్న ఏసీపీ మధు

సిద్దిపేట/సిద్దిపేట టౌన్,అక్టోబర్ 28 : అంబిటస్ విద్యార్థులు చేపట్టిన బృహత్తర కార్యక్రమం సమాజంలో ఎందరికో స్ఫూర్తిని కలిగించాలని సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. ఐటీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంధుల కోసం హైదరాబాద్‌లో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణం కోసం అంబిటస్ విద్యార్థులు అందించిన రూ. 1,07,500 విరాళాల చెక్కును ఫౌండేషన్ ప్రతినిధులకు సోమవారం ఏసీపీ మధు చేతుల మీదుగా అందజేశారు. ప్రిన్సిపాల్ ఎడ్ల జ్యోతి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ విజయ్ భాస్కరరావు పాల్గొన్నారు.

తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నర్సింహులు

సిద్దిపేట, అక్టోబర్ 28 : తెలంగాణ ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా పిల్లి